www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 6 జనవరి 2023
5

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. గురువారం కపిలేశ్వరపురం మండలములోని పడమర ఖండ్రికలో రెండో రోజు గురువారం నిర్వహించిన గడప..గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామాల్లో సమస్యలు ఏమైనా ఉంటే తమ దష్టికి తీసుకురావాలని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి, ఎంపిటిసి సభ్యుడు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు , తిరునాతి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

అమరావతి నుంచి సిఎస్ వీడియో కాన్ఫరెన్స్

పాల్గొన్న కలెక్టర్, జెసి, అధికారులు

ప్రజాశక్తి-అమలాపురం

అమరావతిలోని వెలగపూడి నుంచి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్. జవహర్ రెడ్డి 26 జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష రీ సర్వే, వివిధ ప్రాధాన్యత భవన నిర్మాణ, నివేశన స్థలాల కొరకు జాతీయ రహదారుల కు భూసేకరణ, రెవెన్యూ శాఖకు సంబంధించి స్పందన గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం వ్యవసాయం ఉద్యాన పశువర్ధక శాఖలు గహ నిర్మాణం గ్రామ వార్డు సచివాలయాల్లో స్పందన కార్యక్రమం నిర్వహణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు అమలు అంశాలపై సమీక్షించారు.

ఈ వీడియో కాన్ఫ రెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడు తూ వైఎస్ఆర్ చేయూత, ఆసరా జగనన్న తోడు కార్యక్రమాల ద్వారా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మెప్మా విభాగం బ్యాంకర్ల సమన్వ యంతో ఆదాయ వనరులు ఒనగూరే రంగాల్లో

సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జెసి, అధికారులు

పెట్టుబడి పెట్టించి సుస్థిర జీవనోపాధి కల్పన దిశగా పాటు పడాలన్నారు. జిల్లాలో మత్స్య శాఖ ద్వారా మత్స్యకారుల అభ్యున్నతికి అమలు చేస్తున్న కార్యక్రమాలులో ఆశించిన స్థాయిలో ఉన్నప్పటికీ పురోగతి చిట్ట చివరి లబ్ధిదారుల వరకు మత్స్యశాఖ అమలు చేస్తున్న సంక్షేమాల లబ్ధిని పూర్తిస్థాయిలో అందించాలని మత్స్య శాఖ జేడీని ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాల ప్రకారం భూ సేకరణ ప్రక్రియ సజావుగా చేపట్టి నిర్దేశిత గడువులోగా స్థలాలను సేకరించి నిర్మాణ పనుల కొరకు అప్పగించాలన్నారు. ప్రస్తుత రబి సీజన్లో నాట్లు పూర్తిచేసిన వెంటనే ఇక్రాప్ బుకింగ్ చేయాలని అదే విధంగా రైతు భరోసా పిఎం కిసాన్ పెట్టుబడి నిధులు ఇతర ఇతర ప్రయోజనాలు పొందేందుకు ఇకెవైసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్‌బికెల ద్వారా ఎరువులు క్రిమిసంహారక మందులు సకాలంలో సరఫరా చేయాల న్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మెప్మా విభా గాలు అర్హత గల సంఘాలకు రుణాలు మం జూరు చేస్తూ ఆదాయ వనరులు ఒనగూరే రంగాలలో పెట్టుబడి పెట్టించి యూనిట్లు గ్రౌండ్ చేస్తూ వారికి సుస్థిర జీవనోపాదులు కల్పిస్తూ సంఘ సభ్యుల జీవితా లలో వెలుగులు నింపే దిశగా పాటుపడాలని సూచించారు. కార్య క్రమంలో జిల్లా జెసి ధ్యానచంద్ర, జిల్లా పంచాయతీ అధికారి వి.కృష్ణ కుమారి, డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, గృహ నిర్మాణ సంస్థ పీడీ సిహెచ్.బాబురావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కాకినాడ జిల్లా ఉద్యాన అధికారి ఎన్.మల్లికార్జునరావు, డిఆర్‌డిఎ పీడీ వి.శివ శంకర ప్రసాద్, సిపిఒ వెంకటే శ్వర్లు గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి భీమేశ్వరరావు, మత్స్య శాఖ జెడి షేక్ లాల్ మహమ్మద్, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ ఎ.జైపాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జివి.సత్యవాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దుర్గా రావు దొర, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి గోపాలకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

ద్వారపూడి గొడౌన్‌లో అగ్నిప్రమాదం

రూ.50 లక్షల నష్టం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి మెయిన్ రోడ్డు లోని పుష్పలక్ష్మి, కోవై లక్ష్మి ఇండస్ట్రీల్లో గురువారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదానికి రూ. 50 లక్షల మేర ఆస్తి నష్టం వాటిలినట్లు అనపర్తి అగ్నిమాపక అధికారి జె. శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ చిన్న తరహా పరిశ్రమలో కోయంబత్తూర్ తదితర ప్రాంతాల నుంచి నుంచి తెచ్చిన గ్రైండర్ విడిభాగాలను అమర్చిఇక్కడ నుంచి దుకాణాలకు రవాణా చేస్తుంటారు. గురువారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు రావడంతో పొగ ధారాళంగా వ్యాపించడంతో స్థానికులు అనపర్తి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో గొడౌన్ పూర్తిగా

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

దగ్ధమైంది. ప్రమాదానికి ముందు ఈ పరిశ్రమలో రూ.1.50 కోట్ల సరుకు ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. అగ్నిమాపకాధికారులు తీవ్రంగా శ్రమించి మంటలను అదుపు చేశారు. సంఘటనా స్థలాన్ని జిల్లా అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్ పరిశీలించారు.

'సిబిఎస్ఇ'కి తాపేశ్వరం పాఠశాల ఎంపిక

వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు

ప్రజాశక్తి - మండపేట

తాపేశ్వరంలోని పోలిశెట్టి సత్తిరాజు శ్రీమతి భూషణం ఉన్నత పాఠశాల సిబిఎస్ఇకి ఎంపికైంది. ఈ నేపథ్యంలో గురువారం పాఠశాల ఉపాధ్యాయులను సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు ఘనంగా సత్కరించారు. కార్పొరేట్ కు ధీటుగా అభివద్ధి చేసిన ఈ పాఠశాల రామచంద్రపురం డివిజన్ లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ)కి ఎంపికై మరో మైలు రాయిని చేరుకుంది. వచ్చే విద్యా సంవత్సరంలో 9వ తరగతి నుంచి సిబిఎస్ఇలో బోధన ప్రారంభం కానుండగా ఇప్పటికే ఉపాధ్యాయులకు రాజమహేంద్రవరంలో శిక్షణ ఇచ్చారు. మడత కాజా తయారీ ద్వారా గ్రామానికి

తాపేశ్వరం ప్రభుత్వ పాఠశాల

దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు. తాను చదువుకున్న జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో 2017లో రూ.కోటిపైగా తన సొంత సొమ్ము వెచ్చించి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అభివద్ధి చేశారు. జిల్లా నుంచి 12 పాఠశాలలు ఎంపిక కాగా వాటిలో ఏడు గురుకుల , ఐదు జెడ్పి ఉన్నత పాఠశాలలు ఉన్నా యి. నాలుగు జెడ్పి ఉన్నత పాఠశాలలు అమలాపురం డివిజన్లో ఉండగా రామచంద్రపురం డివిజన్ నుంచి తాపేశ్వరం హైస్కూల్ ఒక్కటే సిబిఎస్ఇకి అర్హత సాధించింది. గురువారం పాఠశాల సిబిఎస్ఇకి ఎంపికైన నేపథ్యంలో హెచ్ఎం గుణ్ణం వీరన్న, ఉపాధ్యాయుడు మద్దాల నాగేంద్రకుమార్, తదితర ఉపాధ్యాయులను మల్లిబాబు సురుచి ఫుడ్స్ లో అభినందించారు.

ఉపాధ్యాయులను అభినందిస్తున్న మల్లిబాబు

రక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి గ్రామీణ గహానికి రక్షిత తాగునీరు అందించేందుకు చర్యలు లక్ష్యంగా ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బివిఎల్.నరసింహారావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ ఎం.పోచమ్మ ఆధ్వర్యంలో జల జీవన్ మిషన్ పథకంపై కార్యదర్శులు, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం గురువారం ఆయన నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సురక్షిత మంచినీరు అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల జీవన్ మిషన్ పథకాన్ని చేపట్టి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి కుళాయి కనెక్షన్‌ను ఇస్తున్నారని అన్నారు. జల జీవన్ మిషన్ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు అనుబంధ శాఖలన్నీ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలన్నారు. దీంతో ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతూ నీరు వథా కాకుండా భావితరాలకు నీటి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ జాన్ లింకన్

కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాగే గ్రామ సర్పంచులు మాట్లాడుతూ కాంట్రాక్టర్ల పనితీరుపై ఆవేదన వ్యక్తం చేస్తూ నిర్ణీత సమయంలో కుళాయిలు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అందించే విధంగా చర్యలు చేపట్టి, గ్రామంలోని సిసి రోడ్లు మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

తుపాను షెల్టర్లను పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

తీర గ్రామాల్లో ఉన్న తుఫాను షెల్టర్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటిని పరిరక్షించుకోవాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి బిఆర్.అంబేద్కర్ సూచించారు. ఎన్.కొత్తపల్లి పంచాయతీ రాఘవులపేటలో ఉన్న తుఫాన్ షెల్టర్ ను గురువారం అమలాపురం ఆర్‌డిఒ బి.వసంతరాయుడితో కలిసి అంబేద్కర్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తుపాను షెల్టర్ నిర్వహణ చూస్తున్న డ్వాక్రా గ్రూపు మహిళలతో ఆయన మాట్లాడారు. తుఫాను సమయాల్లో కాకుండా మిగిలిన సమయాలలో తుఫాన్ షెల్టర్ ను గ్రామంలో జరిగే శుభకార్యాలకు అద్దెకిచ్చి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని తుఫాను షెల్టర్ నిర్వహణకు ఉపయోగించుకోవచ్చని అంబేద్కర్ పలు

నిర్వాహకులతో మాట్లాడుతున్న అంబేద్కర్

సూచనలు చేశారు. రాష్ట్రంలో 275 వరకూ తుఫాను షెల్టర్ లు ఉన్నట్లు అంబేద్కర్ తెలిపారు. తుఫాన్ షెల్టర్ నిర్వహణపై తరచూ పర్యవేక్షించాలని తహాశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి కి ఆయన సూచించారు. ఆయన వెంట విఆర్ఒలు కెవి.రమణ, శ్రీమన్నా రాయణ, ఎ.రాము, మహాదశ శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

బీమా అందజేస్తున్న గొల్లవిల్లి సర్పంచ్ శ్రీ దుర్గ

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

గొల్లవిల్లిలో సహజ మరణం పొందిన వ్యక్తి కుటుంబానికి గురువారం సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ వైఎస్సార్ బీమా పథకాన్ని అందజేశారు. ఇటీవల గ్రామానికి చెందిన సలాది రామకృష్ణ ఆకస్మికంగా మృతి చెందాడు. ఆయన భార్య అనంతలక్ష్మికి బీమా మొత్తం రూ.లక్ష కాగా తక్షణ సాయం గా రూ.10 వేలు సర్పంచ అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు జొన్నాడ చిన్ని, కార్యదర్శి పరమట సాయిబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ భూపతి శ్రవణ్ వర్మ పాల్గొన్నారు.

ఇసుక మేటలు తొలగించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలో పాత కోట లంక భూముల్లో పేరుకుపోయిన ఇసు కను తొలగించాలని గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు ఇసుక లంక భూముల ఉండటం వల్ల పండించుకునే ఒదు కు ఆటంకం కలుగుతుందని, పలువురు స్థాని కేతర్లు దీనిపై రాద్ధాంతం చేస్తున్నారని వీటిన న్నిటినీ పరిశీలించి పాతకోట లంక పొలాల్లో ఉన్న ఇసుకను తొలగించేందుకు అధికారులు ఆదేశాలు ఇవ్వాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కార్టూ'నిజం'

జన గణన, జల గణన అయిపోయాయి.. ఇక మన నాయకుల్లో జలగల గణన ఒక్కటే... మిగిలింది

పలుచోట్ల లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

కె.గంగవరం మండలం పామర్రు సభలో మాట్లాడుతున్న మంత్రి వేణు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో గురువారం వైఎస్ఆర్ పింఛను కానుక వారోత్సవాల్లో భాగంగా పలు చోట్ల ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు ప్రభుత్వం ఈనెల నుంచి పెంచిన రూ.2750 ఫింఛన్ను అందజేశారు. వివరాలు ఇవి..

రామచంద్రపురం జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి పేదలకు పింఛను పెంచారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ అన్నారు ఆయన కె.గంగవరం మండలం పామర్రు గ్రామంలోని జెడ్‌పి హై స్కూల్ లో పెన్షన్ లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గం కె. గంగవరం మండలం లో జనవరి 2023 నాటికీ 10,091 మంది వివిధ కేటగిరి పెన్షన్ దారులకు రూ.2 కోట్ల 70 లక్షల యాభై వేల ఒక్క జనవరి మాసంలో వాలంటీర్లతో చెల్లించారన్నారు. సమావేశంలో రామచంద్రపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, ఎంపిపి పంపన నాగమణి, కె.గంగవరం సర్పంచ్ కోటి నరసమ్మ , తామరపల్లి సర్పంచ్ తోకల మంగ, ఆర్‌డిఒ సింధు. ఎంపిడిఒ ఎన్.శ్రీనివాస్, తహాశీల్దార్ వైద్యానాథ్ శర్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు. వెల్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ విరబోయిన సూరిబాబు ఆధ్వర్యంలో కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమం లో వై సిపి కార్యకర్తలు, కార్యదర్శి రాయుడు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. అన్న మాట ప్రకారం పింఛన్లు పెంచి జగనన్న మాట నిలుపుకున్నారని యనమదల సర్పంచ్ పివివి.రమణ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రూ.2750 పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం** అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వంలో సాధ్యమైందని కొత్తపేట ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు గురువారం కొత్తగా మంజూరైన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. రావులపాలెం మండలానికి సంబంధించి కొత్తగా మొత్తం 435 కొత్త పెన్షన్లు మంజూరుకాగా ఆ పెన్షన్లను ఎమ్ఎల్ఎ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి కర్రి లక్ష్మీ వెంకట నాగదేవి, జెడ్‌పిటిసి సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, వైస్.ఎంపిపి లు గన్నవరపు వెంకటరావు, బొక్కా ప్రసాద్ , రావులపాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, చిర్ల రాము, బొక్కా వెంకట లక్ష్మి, పితాని రాంబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రాజేంద్ర ప్రసాద్, తహశీల్దార్ కె.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఎంపిడిఒ కార్యాలయం వద్ద వైసిపి మండల అధ్యక్షుడు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు నూతన పింఛన్లు పంపిణీ చేశారు.మండలంలో కొత్తగా 286 పెన్షన్లు మంజూరైనట్టు ఎంపిడిఒ కెఎస్.గౌరీ కుమారి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, ఎంపిటిసి ల సమాఖ్య


రావులపాలెంలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, సర్పంచ్ లు కుంచే బుల్లియ్య, జొన్నాడ శ్రీ దుర్గ, కుంచే చిట్టి కుమారి,ఇసుకపట్ల జయమణి, వాకపల్లి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** స్థానిక మండల పరిషత్‌లో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్ఎల్‌సి తోట త్రిమూర్తులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలానికి సంబంధించి 19 గ్రామపంచాయతీల పరిధిలోని 328 మంది లబ్ధిదారులకు పింఛన్లను ఎమ్ఎల్‌సి తోట చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, వైస్ ఎంపిపిలు గుణ్ణం భానుప్రసాద్, సాక శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు శీలం భాస్కరరావు, గొల్లపల్లి సోనియా, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి, తహాశీల్దార్ కె.సూర్యరావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** పట్టణంలో 20వ వార్డు వైఎస్ఆర్ కాలనీలో మంజూరైన పెన్షన్లను చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు శెట్టి కళ్యాణి, ముక్కా లోవలక్ష్మీ దాలియ్య, సచివాలయ కన్వీనర్ పేరూరి మాధవి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తంలో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న సంపద రావు,నాయకులు

మండపేట 20వ వార్డులో లబ్ధిదారునికి పింఛను అందిస్తున్న రాణి

కపిలేశ్వరపురంలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్ఎల్‌సి తోట

ఎన్నికైన మండల నూతన యుటిఎఫ్ కార్యవర్గం

యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండల యుటిఎఫ్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండల యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం మండల ప్రజాపరిషత్ కార్యాలయపు సమావేశ మంది రంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షు లు ఎస్.సాయిరామ్ అధ్యక్షతన నిర్వహిం చారు. మండల మహాసభలో నూతన మండల కమి టీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వై.మురళీ మోహన్ ఎన్నికల అధికారి సమక్షంలో, జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి జె.రూపస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా సభ్యు లను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎస్‌వివిఎన్ఎస్.ప్రసాద్, అధ్యక్షునిగా ఎంవై.ప్రసాదరావు, సహాధ్య క్షులు గాఎం.సురేష్ బాబు, డిడి.లక్ష్మీ దేవి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.సుధాకర్ బాబు, కడలి ప్రసాద్ కోశాధికారిగా ఎన్నికయ్యారు.

పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

పక్షుల సంరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-మండపేట

పక్షుల సంరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఎంపిపి పాఠశాల హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ అన్నారు. స్థానిక సంగమేశ్వర కాలనిలో ఎంపిపి పాఠశాల్లో జాతీయ పక్షుల దినోత్సవం గురు వారం నిర్వహించారు. హెచ్ఎం మాట్లా డుతూ ప్రస్తుత కాలుష్యం నేపథ్యంలో కొన్ని జాతుల పక్షులు అంతరిం చిపోతు న్నాయని కాలుష్య నివారణకు చెట్లు పెంచాల న్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

పదవ తరగతి విద్యార్థులు ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించాలని వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమెల్లి సతీష్ కుమారి కోరారు. ఆమె వెంకటాయపాలెం ఉన్నత పాఠశాల్లో టెన్త్ విద్యార్థులకు ఉచితంగా మోడల్ పేపర్లు పంపిణీ చేశారు. ఆమె సొంత ఖర్చులతో తయారుచేసిన మోడల్ పేపర్లను టెన్త్ విద్యార్థులకు అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులతో పదిక పది పాయింట్లు

విద్యార్థులకు మోడల్ పేపర్లు అందజేసిన వెంకటాయపాలెం సర్పంచ్ సతీష్‌కుమారి

సాధించాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో అందరూ ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం 40 మంది విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన మోడల్ పేపర్లను ఆమె అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జి.రామకష్ణమూర్తి, ఉపాధ్యాయ సంఘం నాయకులు తిలక్ బాబు, రాజారావు, భూలక్ష్మి, డిఎస్ఎల్.దేవి, ఎపిఐడిసి డైరెక్టర్ యల్లమెల్లి రవికుమార్. విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెప్పల స్టాండ్ ఏర్పాటుపై దళిత నాయకుల ఫిర్యాదు

ప్రజాశక్తి-రాజోలు

తాటిపాక సెంటర్లో అంబేద్కర్ విగ్రహం పక్కన చెప్పుల స్టాండ్ ఏర్పాటు చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని గురువారం రాజోలు తహశీల్దార్ బొంతు ముక్తేశ్వరరావుకు దళిత నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల పరిరక్షణ సమితి అధ్యక్షులు బొంతు మణిరాజు మాట్లాడుతూ తాటిపాక సెంటర్లో అంబేద్కర్ విగ్రహ స్థలాన్ని ఉద్దేశ్యపూర్వకంగానే దేవాలయం పేరుతో కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకున్నారని అన్నారు. అంతే కాకుండా అంబేద్కర్ విగ్రహం పక్కన దేవాలయంలోకి వెళ్లేవారికి చెప్పులస్టాండ్ ఏర్పాటు చేయడం దుర్మార్గమనిఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహ స్థలాన్ని పరిరక్షించి, చెప్పుల స్టాండ్ ఏర్పాటు చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను దళిత సంఘాల నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎస్‌సి వెల్ఫేర్ నాయకుడు కొల్లబత్తుల సతీష్, దళిత


తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, ఎమ్ఆర్‌పిఎస్ నాయకుడు తెన్నేటి నాగేశ్వరరావు, చెన్నాడం సర్పంచ్ బడుగు శ్రీనివాసరావు, దళిత నాయకులు కొల్లాబత్తుల వెంకటరమణ, కుసుమ పెరుమాళ్ల కుమార్, మామిడికుదురు మండల అంబేద్కర్ యువజన సంఘ పూర్వపు అధ్యక్షులు బత్తుల జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

ఏడిద రోడ్డులో చెరువులను తలపిస్తున్న గోతులు

బురదమయంగా రహదారి

ప్రజాశక్తి -మండపేట

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గురువారం ఉదయం వరకు కురి సిన వర్షానికి పలు రోడ్లు బురద మ యంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడ్డా రు. గోతులు నీటితో నిండి పోవ డంతో వా హనదారులు అవస్థలు పడుతున్నారు. మం డపేట నుంచి ఏడిద మీదుగా రాజమ హేం ద్రవరం వెళ్లే రోడ్డు అస్తవ్యస్తంగా మారింది.

మూడు గంటల్లో తండ్రి చెంతకు బాలుడు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

బాలుడిని తండ్రికి అప్పగిస్తున్న పోలీసులు

మానసిక పరిస్థితి సరిగ్గా లేని, మాటలు రాని పదేళ్ల మూగ బాలుడు, సాంబమూర్తి నగర్, కాకినాడలోని తమ ఇంటి నుండి తప్పిపోయాడు. బాలుని తండ్రి ఇచ్చిన సమాచారం మేరకు త్రీటౌన్ సిఐ బాలుని తండ్రి వద్ద నుండి బాలుని ఫొటో తీసుకుని, మహిళ పోలీస్, ఇతర వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారం చేసి ,వారి సిబ్బందితో కలిసి కాకినాడ పట్టణంలో ప్రత్యేక టీంలు, మహిళా పోలీసు సహకారంతో వెతకగా, బాలుని ఆచూకీ కాకినాడ కోకిల రెస్టారెంట్ సమీపంలో గుర్తించి, పిల్లవాని తల్లి దండ్రులకు అప్పగించారు. తప్పి పోయిన మూగ బాలుని గంట వ్యవధిలోనే గుర్తించి తల్లితండ్రులకు అప్పగించినందుకు త్రీటౌన్ సిఐ శ్రీనివాస్ ను, మహిళ పోలీసులను, ఎస్పి రవీంద్రనాథ్ బాబు, ఎఎస్పి పి.శ్రీనివాస్, కాకినాడ డిఎస్పి పి.మురళి కృష్ణారెడ్డి అభినందించారు.

త్వరలో జెఎన్‌టియుకెలో స్కౌట్స్ అండ్ గైడ్స్

-విసి ప్రసాద్ రాజు

ప్రజాశక్తి - కాకినాడ

త్వరలో జెఎన్‌టియుకెలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలు ప్రారంభించ నున్నట్టు ఉపకులపతి జివిఆర్ ప్రసాదరాజు తెలిపారు. వర్శిటీక ప్రాంగణంలో గురువారం హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రాజగిరి హరివిఠల్, సెక్రటరీ బి.ఎస్.చంద్రమౌళిలు ఉపకులపతి ప్రసాదరాజుని మర్యాదపూర్వకంగా కలిసి యూనివర్శిటీలో స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను అమలుపరిచేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరాజు మాట్లాడుతూ త్వరలో జెఎన్‌టియుకెలో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అన్ని చర్యలు చేపడతామన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ లో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, నైపుణ్యం, శారీరక, మానసిక దఢత్వం, యోగా, సమాజ సేవ వంటి మంచి లక్షణాలతో పాటు విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఉంటా యన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజాభివద్ధికి కషి చేస్తున్న హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు.

అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ రాజగిరి హరివిఠల్, సెక్రటరీ బి.ఎస్.చంద్ర మౌళిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలు, పాఠశాలల్లోను స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను అమలుపరిచేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అందిస్తున్న సహకారం, తోడ్పాటుకు కృతజ్ఞతలు తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యాలయం 2019లో విశాఖపట్నంలో ప్రారంభించామని, విద్యార్థులందరూ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరి ఉత్తమ పౌరులుగా రూపొందాలని వారు ఆకాంక్షించారు.

వీసీ ప్రసాదరాజును కలిసిన హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ చైర్మన్ రాజగిరి హరివిఠల్, కార్యదర్శి చంద్రమౌళిలు

నేరాలు-ఘోరాలు

బైకు చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి - గండేపల్లి

గత నెల 29వ తారీఖున కాకినాడకు చెందిన రెడ్డి షణ్ముఖరావు అనే ఆసామి తన బంధువులను పరామర్శించుటకు గండేపల్లి మండలం జెడ్. రాగంపేట శివారు ఉన్న సాయి హాస్పిటల్ వద్దకు వచ్చి, తన మోటార్ సైకల్ AP 30 AF4140 ని హాస్పిటల్ బయట పార్క్ చేసి లోపలకి వెళ్ళి వచ్చి చూసే సరికి, గుర్తుతెలియని వ్యక్తి తన మోటార్ సైకిల్‌ని దొంగలించుకొని పోయాడని పోలీస్ స్టేషన్లో షణ్ముఖరావు ఫిర్యాదు చేశాడు. దీనిపై గండేపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

అటవీఅధికారులు పట్టుకున్న టేకు కలప

అక్రమంగా తరలిస్తున్న టేకు కలప స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

అక్రమంగా తరలిస్తున్న టేకు కలప దిమ్మలను సీజ్ చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.సత్యనారాయన హెచ్చరించారు. మండలంలోని గోపవరం గ్రామ సమీపాన బుధవారం అర్ధరాత్రి బొలెరో వాహనంలో టేకు కలపను తరలిస్తుండా పట్టుకున్నామన్నారు. కలపను స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేశామన్నారు. వీటిని రాజమహేంద్రవరంలోని రేంజ్ కార్యాలయంకు తరలించామన్నారు. ఆయన వెంట డిఆర్ఓ శ్రీనివాసరావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ ఎంబిస్.కార్తీక్, వై.శ్రీను ఉన్నారు.

45 మంది బైండోవర్

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

ఎస్పి సిహెచ్.సుధీర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కొవ్వూరు డిఎస్పి వివిఎస్.వర్మ, సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ కె.రామారావు సిబ్బందితో కలిసి మండలంలోని 45 మంది జూదరులను బైండోవర్ చేశారు. వారిని తహశీల్దార్ జి.కనకరాజు ఎదుట హాజరుపరిచ్చారు. సంక్రాంతి సందర్భంగా ఎటువంటి జూదాలు నిర్వహించరాదని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిలు ఎన్.చిన్నయ్య, కె.రమేష్‌బాబు, వై.రాజు, ఆర్‌కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

వరకట్న వేధింపులపై కేసు

ప్రజాశక్తి -మామిడికుదురు

కొమరాడకి చెందిన శంగవరపు విజయదుర్గను భర్త, అత్త వేధిస్తున్న నేరంపై రాజోలు ఎజెఎఫ్‌సిఎమ్ కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేశామని నగరం ఎస్ఐ జానీ బాషా గురువారం తెలిపారు. రామేశ్వవ రాని కి చెందిన శ్రీనివాస్‌తో 2011లో విజయ దుర్గకు వివాహమైంది. వివాహ సమయ ంలో రూ.4లక్షల నగదు 5 కాసుల బంగారం ఇచ్చారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.2021 సంక్రాంతికి భార్య విజయదుర్గను, పిల్లలను పుట్టింట వద్ద వదిలేసి భర్త శ్రీనివాస్ గల్ఫ్ వెళ్లిపోయరు. అప్పటి నుంచి తనను వేధిస్తున్నారని విజయదుర్గ ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ఎఎస్‌పి శ్రీనివాస్‌కు కి వినతిపత్రం అందజేస్తున్న దాడిలో గాయపడ్డ టిడిపి నాయకులు

రౌడీలు..గుండాల సిటీగా కాకినాడ

టిడిపి నాయకులు పై దాడి సరికాదు : మాజీ ఎంఎల్ఎ కొండబాబు విమర్శ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రశాంత వాతావరణ కలిగిన కాకినాడ స్మార్ట్ సిటీని రౌడీలు, గుండాల సిటీగా ఎంఎల్ఎ ద్వారంపూడి మార్చేశారని కాకినాడ సిటీ మాజీ ఎఎల్ఎ వనమాడి కొండబాబు విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన అడ్డుకోవడంపై కాకినాడ సిటీ నియోజకవర్గం గుడారగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసన చేపడుతున్న టిడిపి శ్రేణులపై కర్రలు, ఇనప రాడ్లతో దాడి చేసిన ఎంఎల్ఎ ద్వారంపూడి అనుచరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కొండబాబు జిల్లా ఎఎస్పి పి. శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ నడిరోడ్డుపై కర్రలు ఇనప రాడ్లతో తెలుగుదేశం పార్టీ నాయకులపై దాడి చేసిన ఘటనపై విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో మల్లిపూడి వీరు, సికోటి అప్పలకొండ, తుమ్మల రమేష్, ముగు రాజు, గుమ్మల చిన్న తదితరులు పాల్గొన్నారు.

పేకాటాడుతున్న ఐదుగురి అరెస్టు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్ఐ వై గణేష్ కుమార్ పేకాట శిబిరంపై దాడి చేశారు. దాడిలో ఐదు వ్యక్తులను రూ.10,200 స్వాధీన పరుచుకుని, కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు.

జగన్ తెచ్చిన జిఓను రద్దు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

యువశక్తి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జనసేన నాయకులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తాటిపాక మధు

జగన్ ప్రవేశపెట్టిన జీవో నెంబర్ వన్ రద్దు చేయాలనీ జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గుడారిగుంట ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిర్వహించే యువశక్తి కార్యక్రమం విజయవంతం చేయడానికి జన సైనికులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు కేవలం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర పర్యటనకు సంబంధించి వారాహి వాహనాన్నీ రోడ్ ఎక్కకుండా చేయడంలో భాగంగానే బ్రిటిష్ కాలంనాటి 1861 పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తూ తీసుకొచ్చిన జీవో ఈ కుట్రలో భాగమే అన్నారు. యువశక్తి కార్యక్రమం అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా ఫలితం ఉండదని వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన జీవో ఒకటిని జనసేన పార్టీ పరిగణలోకి తీసుకో వడం లేదని ఆయన తెలిపారు. యువశక్తి కార్యక్రమం నిర్వా హణకు సంబంధించి కాకినాడ రూరల్ నుండి అధిక సంఖ్యలో శ్రీకాకుళం జిల్లా రణస్థలం చేరేందుకు జనసైనికులు సంసిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యువశక్తి పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాకినాడ రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు కరెడ్ల గోవిందు, కరప మండల అధ్యక్షులు బండారు మురళి, నారాయణరావు పాల్గొన్నారు.

జగన్ నిర్బంధ జిఒలు రద్దు చేసేంత వరకు పోరాటం

కాకినాడ : ప్రదర్శన, బహిరంగ సభలు జరుగకుండా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిర్బజీవోలకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో వాటిని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు అన్నారు. గురువారం స్థానిక సాంబమూర్తి నగర్‌లో పిఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పార్టీ గతంలో ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఇలాంటి ప్రదర్శనలు బహిరంగ సభలు పాదయాత్రలు ఇలాంటివి ఎన్నో చేశారనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తు ఎరగాలని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు చేసే హక్కు రాజ్యాంగం హక్కు, గాని రాజ్యాంగ హక్కుని తూట్లు పొడిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని రాజ్యాంగ హక్కులు విలువల కు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోమని రాజ్యాంగ హక్కుల కొరకే ఉద్యమిస్తామని, జగనన్న లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు రుణాలను మంజూరు చేయాలని, ప్రజాధనంతో నిర్మించిన టిట్కో గృహాల శిథిలాస్థితికి చేరక ముందే ఎంపిక చేసిన లబ్ధిదారులకు బకాయి పనులు పూర్తి చేసి ఆ ఫ్లాట్స్ మంజూరు చేయాలని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భవిష్యత్తు కార్యాచరణ చేపడతామని మధు అన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోకల ప్రసాద్, జి లోవరత్నం, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దిరెడ్డిసత్యనారాయణ (పిఎస్) ఎంఎస్ పాల్గొన్నారు.

నూతన దుస్తులు అందిస్తున్న తమ్మన్న దొర

సత్య దేవునికి నూతన దుస్తుల బహూకరణ

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యదేవునికి ఉపాలయాల్లోని దేవతామూర్తులకు సంక్రాంతి సందర్భంగా దాత ఒకరు పట్టు వస్త్రాలు బహుకరించారు అన్నవరం గ్రామానికి చెందిన తమ్మన్న దొర గురువారం దేవస్థానం ఇఒ ఎస్.వి.ఎస్.ఎన్ మూర్తి అందజేశారు. కార్యక్రమంలో విఆర్ఓ దివిస్ కృష్ణారావు, లక్ష్మీనారాయణ అర్చకులు కె.కుమార్, సుధీర్ పాల్గొన్నారు.

పలు కుటుంబలకు కన్నబాబు పరామర్శ.

ప్రజాశక్తి-కరప

కరప గ్రామంలో పలు కుటుంబాలను రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు పరామర్శించారు. గురువారం కన్నబాబు జడ్‌పిటిసి యాళ్ల సుబ్బారావు ఎంపిపి పెంకె శ్రీ లక్ష్మీ సత్తిబాబుతో కలిసి గ్రామంలో చౌదాళ్ల వీర వెంకట రాఘవమ్మ కుమారులు వెంకన్న, నక్కా భాస్కరమ్మ కుమారుడు సామాజిక సేవా కార్యకర్త నక్కా రమణ రావు (బాబ్జి)ను, పోలిశెట్టి సత్యవతి ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - ఆలమూరు

పొజిషన్ సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్ఎల్ఎ చిర్ల

సమస్యల పరిష్కారమే వైసిపి ధ్యేయమని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి పేర్కొన్నారు.బడుగు వాని లంకకు చెందిన ఇద్దరికి పొజిషన్ సర్టిఫికెట్లు సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి, తహశీల్దార్ జి.లక్ష్మీపతి సమక్షంలో ఎమ్ఎల్ఎ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్ఎ మాట్లాడుతూ 8 ఏళ్లుగా కడియం శ్రీదుర్గ, దూలం భాగ్యవతి గహ నిర్మాణానికి పొజిషన్ సర్టిఫికెట్లు లేనందున గృహాలు నిర్మాణం ఆగిందన్నారు. సమస్యను ఇటీవల గ్రామ సర్పంచ్ తన దృష్టికి తీసుకుని వచ్చారని తహశీల్దార్ తో మాట్లాడి వారికి పొజిషన్ సర్టిఫికెట్లు అందజేశామన్నారు. అర్హులయిన ఏ ఒక్క లబ్ధిదారుడిని సంక్షేమ పథకాల నుంచి తప్పించేది లేదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఉప సర్పంచ్ పినమాల జ్యోతి, కటారి గంగరాజు, కటారి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'పథకాలతో ప్రజలను మోసం చేస్తున్న వైసిపి'

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం



మాట్లాడుతున్న ఆనందరావు

పేదలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నామని ప్రగల్బాలు పలుకుతూ మరోపక్క రాష్ట్రాన్ని దోచుకు తింటూ రాష్ట్ర ప్రజలను వైసిపి ప్రభుత్వం మోసం చేస్తోందని అమలాపురం నియోజకవర్గం టిడిపి ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్ఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు విమర్శించారు. గొల్లవిల్లి పంచాయితీ పరిధిలో గురువారం ఇన్‌ఛార్జ్ ఆనందరావు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించి మంచి రోజులు రావాలంటే మళ్లీ చంద్రబాబును సిఎంను చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్ఎల్ఎ జగదీశ్వరి, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు చీకట్ల ఏసుబాబు, నాయకులు పరమట శ్యామ్, చిల్లా పురుషోత్తం, గొలకోటి సత్తిరాజు, అడబాల సత్యనారాయణ, మట్టపర్తి నాగేశ్వరరావు, కాగిత సత్యనారాయణ, నాగారపు అర్జునరావు, కడలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బిఎస్‌పి చైతన్య యాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఫిబ్రవరి 1న ముమ్మిడివరం వస్తున్న బహుజన రాజ్యాధికార చైతన్య యాత్రను విజయవంతం చేయాలని, ఆర్థిక దివాస్ సభ్యత్వాల నమోదును వేగవంతం చేయాలని బిఎస్‌పి జిల్లా ఇన్‌ఛార్జి కాశి లక్ష్మీ భవాని అన్నారు. ముమ్మిడివరంలో బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ సమావేశం నియోజకవర్గ ట్రెజరర్ గుత్తాల ప్రసాద్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సమావేశానికి ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి కాశి లక్ష్మీ భవాని, ఎం.గౌతం అశోక్, జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ హాజరయ్యారు. గత ఏడాది డిసెంబర్ 30న విజయవాడ పార్టీ ఆఫీస్ నందు జిల్లా కమిటీని రాష్ట్ర అధ్యక్షులు గౌరవ భక్కా పరంజ్యోతి ప్రకటించారు. కాశి లక్ష్మీ భవానీని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇన్‌ఛార్జిగా, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అసెంబ్లీ, మండల కమిటీలను పునర్ నిర్మించాలన్నారు. సమావేశంలో బిఎస్‌పి కరపత్రాలను ఆవిష్కరించారు. తాళ్లరేవు మండలం నుంచి కుసుమ శ్రీను, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాలతోడులో వెంకటరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న వేగుళ్ల

పలువురికి ప్రముఖుల పరామర్శ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల మృతుల కుటుంబాలను గురువారం ప్రముఖులు పరామర్శించారు.

మండపేట మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను ఎమ్ఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు గురువారం పరామర్శించారు. పట్టణంలో కుక్కల చిన్న, రాపర్తి పరదేశామ్మ, కాశి సుదర్శనమ్మ, బెజవాడ నాగాముఖేష్, కపిలేశ్వరపురం మండలంలోని అంగర గ్రామంలో చింతా సూర్యనారాయణ, కపిలేశ్వరపురం గ్రామంలో కూళ్ళ అమ్మన్న, మండలంలోని వెలగతోడు గ్రామంలో రిమ్మలపూడి పనసయ్య, పాలతోడులో గుత్తుల సత్యవతి, గంగరాజు రమణ, గోసంగి వెంకటరావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏడిద కొత్తూరులో గరగ వెంకన్నబాబుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేసారు. ఈయన వెంట గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. పాలతోడు గ్రామంలో మాతృ వియోగంతో బాధపడుతున్న ఎంపిటిసి సభ్యుడు చిన్నారి ప్రసాద్ కుటుంబాన్ని వైసిపి రాష్ట్ర కార్యదర్శి దులం వెంకన్నబాబు పరామర్శించారు.

గోకవరం మండలంలోని ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు గురువారం పరామర్శించారు రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన దాకారపు వెంకటేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు కుటుంబాలను ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు. పతీవియోగంతో బాధపడుతున్న వెదురుపాక సర్పంచ్ దాసరి సింగారమ్మను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాతృ వియోగానికి గురైన సీనియర్ రిపోర్టర్స్ మద్దాల బ్రదర్స్‌ను పరామర్శించారు. ఆయన వెంట జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, ఎంపిపి సంకర శ్రీవల్లి, వీరబాబు దంపతులు, వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు తదితరులున్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం



తలపడుతున్న క్రికెట్ జట్లు

శశిధర్ మెమో రియల్ సంక్రాంతి సంబరాల్లో భాగంగా వేలివెన్ను శశి విద్యా సంస్థల ఆవరణలో క్రికెట్ పోటీలు నిర్వహిం చారు. గురువారం మొత్తం నాలుగు మ్యాచ్‌లు జరిగాయని నిర్వాహకులు తెలిపారు. మునిపల్లి, కాల్దారి చిరు టీము, మోర్త, కానూరు టీములు విజేతలుగా నిలిచాయన్నారు. 7, 8 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో సాయంత్రం ఐదు గంటల నుండి 10 గంటల కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల టీములు 9347277254, 9618766221, 9347556292 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు కూలీకి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆలమూరు

216ఏ జాతీయ రహదారిపై మూలస్థానం వద్ద కారు ప్రమాదంలో రైతు కూలీ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బంధువుల ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదైంది. ఎస్ఐ ఎస్.శివప్రసాద్ తెలిపిన వివరాలు ఇవి.. మూలస్థానం అగ్రహారానికి చెందిన నక్క నాగరాజు తన రైతు పశువుల మకాం వద్దకు వెళ్లి బుధవారం రాత్రి నడుచుకుంటూ వస్తున్నాడు. ఈ క్రమంలో మూలస్థానం వద్ద డివైడర్ దాటుతుంటుడా ఇంతలో రాజమహేంద్రవరం వైపు వెళతున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగరాజు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సహాయంతో హైవే అంబులెన్స్ పై రాజమహేంద్రవరం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాధితుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

విద్యార్థులతో ఎమ్ఎల్ఎ శ్రీనివాస్ నాయుడు

వేలివెన్ను జడ్‌పి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు గురువారం ట్యాబ్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా, డిజిటల్ విధానంలో పాఠ్యంశాలు మరింత సులభంగా అర్థమయ్యేలా ట్యాబ్‌లను ముఖ్యమంత్రి జగన్ ఉచితంగా అందిస్తున్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, ఎంపిపి పాలాటి ఎల్లారీశ్వరి, పిఎస్‌సి చైర్మన్, సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాలంటీర్ల నియామకానికి ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

మండలంలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టుల భర్తీకి గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించామని ఇఒపిఆర్‌డి ముత్యం వీరాస్వామినాయుడు తెలిపారు. మండలంలో 12 వాలంటీర్ల పోస్టులకు 17 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారని, ఎంపి డిఒ ఎ.శ్రీనివాస్‌తో కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఉంగ్రాజవరం, సత్య వాడ, పాలంగి, వెలగదుర్రు, వేలివెన్ను, సూర్యారావుపాలెం, పసలపూడిగ్రామాలకు ఈ ఇంట ర్వ్యూలు నిర్వహించామన్నారు.ఎంపికైనవారికి మూడురోజుల్లో నియామకఉత్తర్వులు జారీ చేస్తామన్నారు.

పొగాకు పంటల పరిశీలన

ప్రజాశక్తి -దేవరపల్లి

ఫీల్ ఫ్రెండే సందర్భంగా గురువారం రీజియన్ మేనేజర్ జిఎల్‌కె.ప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యులు దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం వేలం కేంద్రాల పరిధిలోని సాగవుతున్న పొగాకు పంటను గురువారం సందర్శించారు. చీడపీడల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట మొగ్గ దశలోనే తల తుంచి జిడ్డు మందు తగు మోతాదులో వేయాలన్నారు. పిహెచ్ పిఎం, ఎన్‌టిఆర్ ఎం. క్యూరింగ్, గ్రేడింగ్‌లో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ బృందంలో ఎస్‌జిఒ వి.శివకుమార్, ఐటిసి ప్రతినిధులు ఎల్.యశ్వంత్‌కుమార్, జిపిఎ ప్రతినిధి రవి, పిఎస్ఎస్.సీతారామరాజు, ఫీల్డ్ ఆఫీసర్ కె.హరేరామ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రైతు నాయకులు కరుటూరి శ్రీనివాసరావు, కరటూరి శరత్‌బాబు ఉన్నారు.

జూదాలు నిర్వహించకుండా చర్యలు

ప్రజాశక్తి - పెరవలి

సంక్రాంతి నేపథ్యంలో జూదాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ టి.రాజేశ్వరి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అధ్యక్షతన పోలీస్, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మండలంలో కోడిపందేలు, గుండాట, పేకాట ఇతర జూ దాలు జరక్కుండా బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. జూదాలు నిర్వహిస్తే చట్ట పరమైన చర్యలు తగవన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎం.సూర్యభగవాన్, డిటి కనకదుర్గ, ఆర్ఐ పావని, ఎంఇఒ వెలగల హైమావతి, పంచాయతీ విస్తరణ అధికారి నరసింహమూర్తి,కార్యదర్శి పాల్గొన్నారు.

శిఖర్జీని పర్యాటక ప్రాంతంగా మార్చొద్దు

ప్రజాశక్తి - నిడదవోలు

జార్ఖండ్ రాష్ట్రంలోని సమ్మిద్ శిఖర్జీ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చొద్దంటూ జైనులు గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. తొలుత వారు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ శిఖర్జీ ప్రాంతాన్ని జైనులు అత్యంత పవిత్రంగా చూసుకుంటారన్నారు. దీన్ని పర్యాటక ప్రాంతంగా చేయడం వల్ల తమ మనోభావాలు దెబ్బతింటాయన్నారు.

In the Court of the II Addl. JFC Magistrate, Rajamahendravaram

O.S. No. 45/2020

Between:

Nambattula Mounika, W/o. Kama Rau, aged 30 years, D.No. 26-13-1/3, Kambalapeta, Rajamahendravaram, E.G.Dt., ***...Plaintiff***

AND

Kamari Venkata Ramana, S/o. late Nooka Raju, aged 45 years, Govt. Employee, R/o. Chenchula Colony, Sanitorium, Rajamahendravaram Rural. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాదికి పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినా వారు వాటిని తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావునా **దివి. 19-01-2023 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా మీ తరపున ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలును తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.దిలీప్‌కుమార్
కె.శంఖర్ రాజా
రాజమండ్రి అడ్వకేట్స్
05-01-2023 రాజమహేంద్రవరం

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టులో రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

I.A. 540/2021; A.S.S.R. 1141/2018

Between:

SAVARA JORADU...Petitioner / Appellant

and

KOVVURI VIJAYA BHASKARA REDDY ...Respondent / Plaintiff

Respondent:

Kovvuri Vijaya Bhaskara Reddy,
S/o. Narayana Reddy, Age 42 Years,
Hindu, Cultivation, R/o. D.No. 32-4-5,
Mutchimilli Road,
Ramachandrapuram Town & Mandal.
Dr. B.R. Ambedkar Konaseema District.

పై నెంబరు I.A. 540/2021 in A.S.S.R. 1141/2018 శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టువారు మీకు ఈ I.A. నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలు జరుపుటకు ఆర్డరు వేసియున్నారు. కావున మీరు శ్రీ కోర్టువారి యెదుట **ది. 19-01-2023 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు గానీ, మీ తరుపున ప్లీడరు గారి ద్వారా గానీ స్వయముగా హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియచేయగలరు. లేని యెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానం చేయగలరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులుతో)

నేలపాటి వీరభద్రరావు, B.A., B.Ed, LLB
నేలపాటి వీరవెంకట రమణ, B.A., LLB, LLM
నేలపాటి ఆదినారాయణ, B.A., LLB
శ్రీమతి నేలపాటి నాగ శ్వేత, B.L.S./LLB, D.C.L.
రామచంద్రపురం అడ్వకేట్స్, రామచంద్రపురం.
ది.05-01-2023 సెల్: 99895 65968

మహారాజశ్రీ 6వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 781/2021

Between:

Reddy Rambabu @
Reddy Sriramchandra Chowdary ***...Plaintiff***

AND

1. Gurrapu Sunil Kumar, S/o. Emmanial, Hindu, Government Employee, aged 38 years, D.No. 10-120/18/1, Quarry Road, Dowlaiswaram, East Godavari District RJCJ.
2. Gurrapu Lavanya, W/o. Gurrapu Sunil Kumar, Hindu, aged 35 years, D.No. 10-120/18/1, Quarry Road, Dowlaiswaram, East Godavari District, RJCJ. ***...Defendants***

పై నంబరు దావాలో 1, 2 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 25-1-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి కె.జగదీష్‌కుమార్
05-1-2023 అడ్వకేటు, రాజమండ్రి

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జివారి కోర్టులో రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

I.A. 539/2021; A.S.S.R. 1141/2018

Between:

SAVARA JORADU...Petitioner / Appellant

and

KOVVURI VIJAYA BHASKARA REDDY ...Respondent / Plaintiff

Respondent:

Kovvuri Vijaya Bhaskara Reddy,
S/o. Narayana Reddy, Age 42 Years,
Hindu, Cultivation, R/o. D.No. 32-4-5,
Mutchimilli Road,
Ramachandrapuram Town & Mandal.
Dr. B.R. Ambedkar Konaseema District.

పై నెంబరు I.A. 539/2021 in A.S.S.R. 1141/2018 శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టువారు మీకు ఈ I.A. నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలు జరుపుటకు ఆర్డరు వేసియున్నారు. కావున మీరు శ్రీ కోర్టువారి యెదుట **ది. 19-01-2023 తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు గానీ, మీ తరుపున ప్లీడరు గారి ద్వారా గానీ స్వయముగా హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియచేయగలరు. లేని యెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానం చేయగలరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులుతో)

నేలపాటి వీరభద్రరావు, B.A., B.Ed, LLB
నేలపాటి వీరవెంకట రమణ, B.A., LLB, LLM
నేలపాటి ఆదినారాయణ, B.A., LLB
శ్రీమతి నేలపాటి నాగ శ్వేత, B.L.S./LLB, D.C.L.
రామచంద్రపురం అడ్వకేట్స్, రామచంద్రపురం.
ది.05-01-2023 సెల్: 99895 65968

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189